


# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం జనవరి 15 , 2024 5 పేజీలు


## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### -ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జుకు వినతి పత్రం అందజేత



**సిరికొండ జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వాయి పెట్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టి పెట్టి కృషి చేయాలని వాయిపేట్ గ్రామస్తులు కోరారు.ఆదివారం ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ ను కలుసుకొని,శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వాయి పెట్ గ్రామం నుంచి మహంకాళి దేవస్థానం వరకు గ్రావెల్ రోడ్ మంజూరు చేయాలని, గ్రామ పక్కనున్న చెరువు కట్టను ఎత్తు పెంచాలని చెరువులు పునరుద్ధరణ,చేయాలని కోరారు. చెరువుల మరమ్మతులు చేపట్టక రెండు గ్రామంలో ఉన్న రైతులు నష్టం పోతున్నారని సూచించారు. వెంటనే దానికి పరిష్కారం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత


**కడెం,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్:**

అడవుల రక్షణ వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉడుంపూర్ డిఆర్ఓ ప్రకాష్ అన్నారు .ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ అటవీ రేంజ్ పరాదిలోని కల్లెడ గ్రామంలో అడవుల రక్షణ వన్యప్రాణుల సంరక్షణ పట్ల గ్రామస్తులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ప్రకాష్ మాట్లాడుతూ, అడవులలో నిప్పు పెట్టడం కానీ వన్యప్రాణులను వేటాడడానికి ప్రయత్నం చేసిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. అడవుల రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుపతి ,అటవీ అధికారులు ప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు చెల్లించండి మహాప్రభో..!

- ❖ అప్పుల ఊబిలో సర్పంచులు ❖ అభివృద్ధిపనులకు సొంత డబ్బులు
- ❖ ఉన్నవారు భూములమ్మి.. లేనివారు అప్పులు తెచ్చి ❖ నేటికి రాని బిల్లులు
- ❖ పనుల తాలుకు డబ్బుల కోసం నిరీక్షణ ❖ పక్షం రోజుల్లో ముగియనున్న సర్పంచ్ లపదవీ కాలం
- ❖ ప్రభుత్వం మారడంతో బిల్లులపై ఉత్కంఠ ❖ సర్పంచుల ఆవేదన
- ❖ ఉన్నవారు భూములమ్మి.. లేనివారు అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు
- ❖ పక్షం రోజుల్లో ముగియనున్న సర్పంచ్ ల పదవీ కాలం
- ❖ పనుల తాలుకు డబ్బుల కోసం నిరీక్షణ ❖ ప్రభుత్వం మారడంతో బిల్లులపై ఉత్కంం




2 లో

## ఇంటింటికి ప్రతిరోజు మంచినీరు- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల టౌన్, జనవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇంటింటికి త్రాగునీరు పథకాన్ని సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంచిర్యాల్ పట్టణంలోని అశోక్ రోడ్ ప్రాంతంలో పూజా కార్యక్రమం నిర్వహించి మంచిర్యాల్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. త్రాగునీరు పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసిన మున్సిపల్, మిషన్ భగీరథ, ఆర్. డబ్ల్యూ. ఎస్., పబ్లిక్ హెల్త్ అధికారులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆమె ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో భాగంగానే మంచిర్యాల పట్టణంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టామని, తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అర్హులైన ప్రజలకు అందే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ నాయకులు ఉప్పలయ్య, తూముల నరేష్, పూదరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు చెల్లించండి మహాప్రభో..!

**ఆదిలాబాద్ , జనవరి 14, సూర్య మేజర్ న్యూస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్య క్రమంలో భాగంగా సర్పంచ్ లు సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు. గత పాలకుల నియంతృత్వ ధోరణి, కేసీఆర్ నిర్లక్ష్యంతో చాలా గ్రామాల సర్పంచులకు పనుల తాలూకు బిల్లులు మంజూరు కాలేదు. దీంతో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక, అసలు తీర్చలేక ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే చాలా మంది గ్రామ ప్రథమ పౌరులు గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్షం రోజుల్లో పదవీ కాలం ముగియనుండ దంతో బిల్లులు చెల్లించి అప్పుల ఊబి నుంచి రక్షిం చాలని వేడుకుంటున్నారు.






ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల పరిధిలో 32 గ్రామపంచాయతీలుండగా దాదాపు అన్నింటా రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, క్రీడా ప్రాంగ ణాలు, పల్లె ప్రకృతి వనాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు మొదలగు అభివృద్ధి పనులను సర్పంచులు చేపట్టారు. ఉపాధి హామీ పథకం కింద వైకుంఠధామాలు, పల్లె ప్రకృ తి వనాలు,నర్సరీలకు సర్పంచులు రూ. లక్షల్లో అప్పు లు చేసి పనులు పూర్తిచేసి బిల్లుల కోసం ఏడాదిగా ఎదురుచూస్తున్నారు. సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటికే గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసినా, ఏపనికి ఇంతవరకు పూర్తి స్థాయిలో బిల్లులు రాలేదని వారు వాపోతున్నారు. నెలనెలా విద్యుత్ బిల్లులు, జీపీ ట్రాక్టర్ కిస్తీలు, మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలకు వెతుకులాట తప్పడం లేదంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా బిల్లులు చెల్లించక అరిగోస పడినట్లు తెలిపారు. సర్పంచ్ గా గెలుపొంది అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు సర్పంచులు అప్పుల బాధ తట్టుకోలేక సాగు భూములు అమ్ముకున్న దాఖలాలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించి బిల్లులు క్లియర్ చేయాలని వేడుకుంటున్నారు.

**ఏకగ్రీవ పంచాయతీలకు మొండిచేయే..**

2018 సర్పంచ్ ఎన్నికల సమయంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఏకగ్రీవ సర్పంచ్ ల తాలూకు గ్రామాల అభివృద్ధికి రూ. 10లక్షలు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో చాలా వరకు గ్రామాల్లో ఏకగ్రీవం వైపే మొగ్గు చూపారు. అభివృద్ధికి నిధులు మంజూరవుతాయన్న ఆశతో లీడర్లు సైతం అంగీకరించారు. కానీ గెలిచిన తర్వాత 5 ఏళ్లు గడచినా గత ప్రభుత్వం మాత్రం ఏకగ్రీవ పంచాయతీలకు మొండి చేయి చూపింది. దీంతో సదరు సర్పంచులు పెట్టిన డబ్బులు రాక అప్పుల్లో కూరుకపోయారు. అదే విధంగా గ్రామాల్లో గత ఎన్నికల సమయంలో గెలుపు కోసం లక్షల్లో ఖర్చు పెట్టిన ప్రజాప్రతినిధులు సైతం ఉన్నారు. వారు సైతం చేసిన పనులకు బిల్లులు అందక, ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి పొందక తలలు పట్టుకుంటున్నారు

**తెచ్చిన అప్పులు తీరేనా..?**

రూ. లక్షల్లో అప్పు తెచ్చి గ్రామాల అభివృద్ధి పనులు చేపట్టామని సర్పంచ్ లు చెబుతున్నారు. ఏళ్లు గడు స్తున్నా ఇంతవరకు బిల్లులు రాలేదని, తమ పదవీ కాలం పక్షం రోజుల్లో ముగియనుండడం, చేసిన అప్పులైన తీరుతాయో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పూర్తి చేసిన పనుల బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

**చేసిన పనులకు బిల్లులు రాలేదు..**
**-ఆడిగం రాజు ,వాంకిడి గ్రామ సర్పంచ్**

గ్రామంలో చేపట్టిన పనులకు బిల్లులు రాలేవు. ఏడాదిగా బిల్లుల కోసం ఎదురు చూస్తున్నాము. గ్రామంలో అప్పులు చేసి రూ.ఐదు లక్షలు వెచ్చించా. మరో కొద్ది రోజుల్లో నా పదవీ కాలం ముగుస్తుంది. డబ్బులు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**అప్పులకు వడ్డీలు కడుతున్నా...**
**-జాదవ్ కల్యాణి మహేందర్.సావర్గం గ్రామ సర్పంచ్**

పంచాయతీ నిర్వహణ కోసం రూ.లక్షల్లో అప్పులు చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులు ఇచ్చిన వాళ్లు అడుగుతున్నారు. పంచాయతీలో పనుల కోసం తెచ్చిన అప్పులకు ప్రతినెలా వడ్డీలు కడుతున్నాను. గత ప్రభుత్వం సర్పంచులను ఉరుకుల పరుగులు పెట్టించింది. సర్పంచ్ గా గెలిచిన సంతోషం లేదు. గ్రామ అభివృద్ధికి పరితపిస్తే అప్పులే మిగిలాయి.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- కొత్తగా ఏర్పాటు అయిన కోసు పటేల్ గూడలో సౌకర్యాలు కల్పించాలి**



**సిరికొండ జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సుంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని పాండుగూడ గ్రామము నుంచి గత రెండేళ్ల క్రితం విడిపోయి నూతనంగా కొత్తగా ఏర్పాటు చేసిన కోసు పటేల్ గూడ గ్రామానికి రోడ్డు, పాఠశాల,విద్యుత్ తోపాటు తగు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ, ఆదివారం బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ను పలువురు గ్రామ పెద్దలుజ్ కలిసి, ఏర్పడిన కొత్త గ్రామములో ఒక సారి గ్రామానికి సందర్శించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్. సీనియర్ నాయకులు మాధవ్ పటేల్. గ్రామస్తులు కుమరం యాదవ్ రావ్ పెందుర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల నూతన మండల కార్యవర్గం ఎన్నిక



**నేరడిగొండ, జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం నేరడిగొండ మండల తెలంగాణ ఉద్యమకారులు,నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల కన్వీనర్ గా జాదవ్ కపిల్ దేవ్,కో కన్వీనర్ లుగా గడ్డం మల్లేష్,ఎస్కె బాబా,కోశాధికారిగా అడేపు రమేష్,ప్రధాన కార్యదర్శిగా ఎం ఏ రహీం.సంయుక్త కార్యదర్శిగా ఏలేటి మోహన్ రెడ్డి,గంధం మోహన్,కుంట కిరణ్ కుమార్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులుగా పచ్చు సింగ్ సాబ్లే,రాజు,అప్సర్, గాదె రవి,ఎం ఎ సలీమ్,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అడవుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కడెం,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్:**

అడవుల రక్షణ వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉడుంపూర్ డిఆర్ఓ ప్రకాష్ అన్నారు .ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ అటవీ రేంజ్ పరిధిలోని కల్లెడ గ్రామంలో అడవుల రక్షణ వన్యప్రాణుల సంరక్షణ పట్ల గ్రామస్తులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ప్రకాష్ మాట్లాడుతూ, అడవులలో నిప్పు పెట్టడం కానీ వన్యప్రాణులను వేటాడడానికి ప్రయత్నం చేసిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. అడవుల రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుపతి ,అటవీ అధికారులు ప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నెల చివరి వారంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**-మురాడి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఇంద్రవెల్లి,జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**



త్వరలో ఇంద్రవెల్లి మండలానికి సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు.ఆదివారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన నాగోబా ఆలయ మురాడి పనులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మెస్రం వంశీయులతో కలసి పరిశీలించారు. ముందుగా మురాడి ఆలయంలో నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెస్రం వంశీయులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల చివరి వారంలో ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపం వద్ద స్మృతి వనంతో పాటు నాగోబా మురాడి ఆలయాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.మిగిలిన మురాడి ఆలయ పనులను ఈనెల 20వరకు త్వరితగతిన పూర్తి చేయాలనీ మేస్త్రిలను ఆదేశించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల వితరణ



**భైంసా,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని దేగాం గ్రామంలో అయోధ్య రాములోరి పూజిత అక్షింతలను ఇంటింటికి వితరణ గావించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు మరియు రామ భక్తులు ఇంటింటికి వెళ్లి అయోధ్య రాములోరి అక్షింతలను మహిళలకు ఇచ్చి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అంతేకాకుండా ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆరోజు అక్షింతలతో శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ్ సఫోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు,పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ





**కుబీర్,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని కస్రా గ్రామంలో గ్రామీణ్ సఫోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు,పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామీణ్ సఫోర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడారి నరేష్ మాట్లాడుతూ సమాజంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని,వృద్ధులను ఆదరించటంతో పాటు,విద్య,వైద్యం,ఉపాధి కల్పనకు నిరంతరం పాటుపడుతున్నమని తెలిపారు.అంతేకాకుండా సమాజహితం కొరకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తపస్ నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్,గ్రామ సర్పంచ్ అశోక్,ఉపసర్పంచ్ ఆనందరావు పటేల్,విడిసి చైర్మన్ ముత్యం,ఫౌండేషన్ సభ్యులు ఆర్. రాజేశ్వర్, దిగంబర్ పటేల్, రోహిత్, నవీన్, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, ముత్యం,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# సంక్రాంతి ముగ్గుల పోటీలు




**- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువతులు.**

**- విజేతలకు ఫౌండేషన్ చైర్మెన్ కంది శ్రీనివాసరెడ్డి బహుమతులు ప్రదానం**

**ఆదిలాబాద్ జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్‌లోని తిర్పెల్లి రామాలయం ఆవరణలో ఆ భవ్యరాముడి సన్నిధిలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగాయి.సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఔత్సాహికులైన మహిళలు, యువతులు తరలివచ్చి రంగురంగుల రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేవిధంగా,నూతన సంవత్సరంలో తొలి పండుగ అయిన సంక్రాంతి ఫెస్టివల్ ప్రాశస్త్యాన్ని తెలియజేసేవిధంగా రంగవల్లులతో రాములోరి ఆవరణను శోభాయమానంగా తీర్చిదిద్దారు. అందమైన రంగులతో అద్భుతంగా, ఆలోచింపజేసే విధంగా సందేశాత్మక చిత్రాల రూపంలో ముగ్గులతో ప్రాణంపోసి ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి కేఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి తన సతీమణి సాయిమౌనారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా రంగవల్లులను పరిశీలించి వాటిని వేసినవారిని అభినందించారు.ప్రకృతి యొక్క గొప్పతనాన్ని, తెలుగువారి ఔనత్యాన్ని, పండుగ ప్రాశస్త్యాన్ని తెలిపేలా ఎంతో సందేశాత్మకంగా ముగ్గుల రూపంలో శోభాయమానంగా తీర్చిదిద్దిన వారందరూ విజేతలేనని, గెలుపు ఎవరిదైనా మంచి వాతావరణంలో జరిగిన పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల్లో గెలిచినా ఓడినా తాను ప్రజలతోనే ఉంటానని ఎన్నికల కంటే ముందే చెప్పానని, తాను ప్రజల మనిషినేనని అన్నారు. ప్రజాసేవా కోసమే అంకితమై పనిచేస్తానని పేర్కొన్నారు. ఆదిలాబాద్ యువత కోసం ఏదైన చేయాలనే సంకల్పం ఉందని, ఆ దిశగా విద్యావంతులైన యువతకు ఉన్నత విద్య కోసం శిక్షణ ఇప్పించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని, అన్నివేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం విజేతలుగా నిలిచిన మహిళలు, యువతులకు మొదటి ఐదు బహుమతులుగా పట్టు చీరలతోపాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులను ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు ప్రియాంక మహజన్, ప్రధాన కార్యదర్శి పడిగెల సుశ్మిత, కోశాధికారి గాదేవార్ అశ్విని, బ్రాహ్మణ సమాజ్ గాయత్రి మహిళా మండలి అధ్యక్షురాలు స్వరూపారాణి దేశ్‌పాండే,లత టీచర్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కేఎస్ఆర్ ఫౌండేషన్ సిబ్బంది, అమ్మన్యూస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### ముగ్గుల పోటీల విజేతలు వీరే

మంచి పండుగ వాతావరణంలో జరిగిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన వచ్చింది. పట్టణం నలు మూలల నుండి ఔత్సాహికులైన మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ రంగువల్లుల పోటీల్లో భాగస్వాములయ్యారు. పండుగ విశిష్టతను తెలియజేస్తూ వేసిన ముగ్గుతో ఆహుతులను, అతిథులను ఆకట్టుకుని స్ఫూర్తి మొదటి బహుమతిని పొందారు.అలాగే ద్వితీయ బహుమతిని జి. అంజలి, తృతీయ బహుమతి టి.పల్లవి, నాలుగో బహుమతి డి.లక్ష్మీ,ఐదో బహుమతి జే.హర్షిత సొంతం చేసుకున్నారు.వీరందరికీ కేఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఇతర అతిథులు, న్యాయ నిర్ణేతలతో కలిసి పట్టు చీరలను బహుమతి కింద అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్నవారికి సైతం కన్సోలేసన్ బహుమతులను అందించి అభినందించారు.



## మరణించిన వారి కుటుంబాలకు పరామర్శ



**తలమడుగు,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని ఝరి గ్రామనికి చెందిన సీడం మహేష్(టీచర్) మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, అదే గ్రామానికి చెందిన మాచర్ల భగీరథ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, తాంసి మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన చింతలపల్లి రవీందర్ రెడ్డి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్, తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, వాయిస్ ఎంపీపీ మాధవ్, ఝరి సర్పంచ్ రఘు, తేజాపూర్ సర్పంచ్ ప్రఫుల్ రెడ్డి, సుంకిడి ఎంపీటీసీ వెంకన్నయాదవ్, అధికార ప్రతినిధి పసుల సంటి, మాజీ సర్పంచ్ జనక్ పటేల్, భోజరెడ్డి, మౌలాల, విలాస్, జైతు పటేల్ తదితరులున్నారు.

## బోసి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



**తానూర్,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం బోసి గ్రామంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారుల పోరాటాలను ప్రముఖ కవులు జాదవ్ పుండలిక్ రావు పటేల్,జనార్దన్ రెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ గౌడ్ తో కలిసి గ్రంథస్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోసి గ్రామ ఉద్యమకారులు నక్కల మోహన్ గౌడ్, శివదాస్,శిఖరప్ప,రాములు,ఉత్తమ్ బాలేరావు, రాఘవులు,భోజన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**కడెం,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ ,పేంబి మండలాలకు చెందిన యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని టీఆర్ఎస్వీ ఉమ్మడి అదిలాబాద్ పశ్చిమ జిల్లా మాజీ అధ్యక్షులు కొప్పుల నరేష్ అన్నారు. ఈ పోటీలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని ఆసక్తి గల క్రీడాకారులు ఖానాపూర్ వారు 9989586568, కదం 9000394487, దస్తురాబాద్ 9492137554, పెంబి 9346590349 నంబర్లకు సంప్రదించగలరు అని అన్నారు. ఇందులో సారంగాపూర్ సర్పంచ్ రాజారెడ్డి, ఉప సర్పంచ్ కోల లావణ్య నరేష్, కరోబార్ శ్రీనివాస్ లింగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,రాకేశ్, దాడిసెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సుంక్లి గ్రామంలో చిరుత పులి కలకలం

**భైంసా,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

బైంసా మండలంలోని సుంక్లి గ్రామంలో చిరుత పులి కాలి ముద్రలు కలకలాన్ని రేపాయి.గ్రామ శివారులోని ఒక పంట చేనులో చిరుత పులి నడుచుకుంటూ వెళ్లిందని ఒక రైతు గ్రామస్తులకు సమాచారాన్ని అందించారు.అనంతరం చిరుత నడుచుకుంటూ వెళ్లిన ప్రదేశాన్ని గ్రామస్తులు పరిశీలించారు.చిరుత సంచారం పట్ల గ్రామస్తులు,రైతులు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్,అధికారులు తెలిపారు.



# కన్నుల పండుగ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలు

## భక్తులతో కిక్కిరిసిపోయిన బరంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం

**తలమడుగు, జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**



తలమడుగు మండలంలోని బరంపూర్ కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఈ మాసంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చార్నాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను జరిపారు. సంక్రాంతి పండగ సెలవులు కావడంతో ఆలయానికి ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మండల వాసులే కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు విచ్చేయడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణాన్ని పురస్కరించుకొని రెండు మూడు రోజుల నుంచి ఆలయాన్ని పూలమాలతో మామిడి తోరణాలతో రంగురంగుల కాంతి రేఖలతో ఆలయాన్ని అలంకరించారు. భక్తులు అధికంగా రావడంతో రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కళ్యాణ అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ముడుపు కేథరేశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులు కస్తాల ప్రతాప్ కోశాధికారి బర్కం మల్లేష్ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.






# ఘనంగా గోదాదేవి కళ్యాణం

**శ్రీరాంపూర్, జనవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

వెంకటేశ్వర స్వామి టెంపుల్ నస్పూర్ (షిర్కే )లో గోదారంగనాథ స్వామి వారి కళ్యాణం ఘనంగా ఆదివారం రోజున జరిగినది. ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణ తర్వాత అయోధ్య నుంచి వచ్చినా రాముల వారి తలంబ్రాలు, గోదా అమ్మవారి కళ్యాణం తలంబ్రాలు కలిపి, భక్తులకు ఇవ్వడం జరిగినది. తదనంతరం మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7 గంటలకు అంగరంగ వైభవంగ కోలాటంల నృత్యంతో, పల్లకి సేవ గుడి చుట్టూ రా, మాడవీదులుగా తలపించే విధంగా ఆలయ కమిటీ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు సముద్రాల లక్ష్మీనాచార్యులు వెంకటరమణ, నరేష్, ఆలయ కమిటీ నుండి కారసాల మల్లికార్జున రావు, అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, ఆర్గనైజర్ సెక్రెటరీ సూరపనేని శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, వేణు, మధు, తాళ్లపల్లి శ్రీనివాస్, వికాస్ తరంగిణి సభ్యులు, భాగ్యలక్ష్మి భాస్కర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, లింగమూర్తి,మంజుల తదితరులు పాల్గొన్నారు.





సూర్య



# మానవసేవే.... మాధవసేవ

**- సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు**

**- స్వంత వాహనంలో ఆసుపత్రికి రోగుల తరలింపు**

**ముధోల్, జనవరి14 ,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన గడ్డం సుభాష్ తనదైన శైలిలో ప్రజలకు సేవ చేస్తూ మన్ననలు పొందుతున్నాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తూ తనవంతుగా వచ్చే రోగులకు సాయం చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తన స్వంత వాహనంలో రోగులను తరలించి ప్రాణాలను సైతం కాపాడుతున్నాడు. కరోనా సమయంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న సమయంలో ధైర్యాన్ని చెప్పి వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా ప్రోత్సహించారు. అదేవిధంగా గర్భిణీలకు 24 గంటల పాటు తన వంతుగా సహాయ సహకారాలు అందించారు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా మహమ్మారి నిర్మూలనే ధ్యేయంగా చేపట్టిన వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా మానసిక రోగులకు ఇంటికి వెళ్లి టీకాలు వేయించారు. పురిటి నొప్పులతో బాధపడే గర్భిణీలకు తన స్వంత వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటారు. ఆసుపత్రిలోని వైద్యులు అర్ధరాత్రి సైతం వచ్చిన గర్భిణీకి చికిత్సను అందించి ప్రసవం చేశారు. దాదాపు 20 మంది గర్భిణీలకు ప్రైవేటు ఆసుపత్రులకు బదులుగా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఆకర్షితుడై ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చేస్తున్న ఉద్యోగం చిన్నది అయిన సేవ చేయాలని ఆశయం పెద్దగా ఉంది. వ్యాక్సినేషన్ తో పాటు గర్భిణీలకు అత్యవసర సమయంలో వైద్యం కొరకు తనకు సంప్రదించిన వారికి ఎల్లప్పుడూ నేనున్నానంటూ భరోసా ఇస్తూ తనవంతుగా సహాయ సహకారాలు అందించారు. విధులను సైతం క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ ఆసుపత్రి వైద్యులతో పాటు జిల్లాల ఉన్నతాధికారుల ప్రశంసపొందారు. సేవా కార్యక్రమాలే ధ్యాసగా ముందుకెళ్తానని వెల్లడించారు. జీవితంలో తన వెంట చివరి వరకు ఉండేది సేవా కార్యక్రమాలు తప్ప అస్తిపాస్తులు కాదన్న పెద్దల మాటలు సద్ది మూటగా చేసుకొని ముందుకు పోతానని పేర్కొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**ముధోల్, జనవరి14,సూర్య మేజర్ న్యూస్**



బాసర గ్రామానికి చెందిన హైమద్ హుస్సేన్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఆదివారం ముధోల్ మాజీ జెడ్పిటిసి, బీజేపీ నాయకులు లక్ష్మీ నర్సాగౌడ్, నాయకులు సాయినాథ్ ఆసుపత్రికి వెళ్ళి బాధితుడిని పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన భైంసా మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీ

**భైంసా,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం భైంసా శాఖ ఆధ్వర్యంలో తపస్ 2024వ సంవత్సరపు క్యాలెండర్ ను భైంసా మండల ఎంపీపీ అబ్దుల్ రజాక్,వైస్ ఎంపీపీ నర్సరెడ్డి లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తపస్ నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్,బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే బాజీరావు,గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కదారి నరేష్,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గాలిపటం ఎగరవేసిన నిర్మల్ ఎమ్మెల్యే

**నిర్మల్ జనవరి 14, సూర్య మేజర్ న్యూస్**



సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో గాలిపటాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక పండుగలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వాటిని పరిరక్షించుకోవాలన్నారు. అనంతరం భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## భైంసాలో కొనసాగుతున్న బౌద్ధ దమ్మ మహిళ శిక్షణ శిబిరం

**భైంసా,జనవరి 14,సూర్య మేజర్ న్యూస్**

ప్రజ్ఞా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ లో కొనసాగుతున్న బౌద్ధ దమ్మ మహిళ శిక్షణ శిబిరం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన వక్తలు మాట్లాడుతూ మహిళలు సన్మార్గంలో ప్రయాణిస్తూ ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులు ధర్మాజీ చందనే,ప్రజ్ఞా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,బౌద్ధ దీక్ష మహిళలు మరియు రాహుల్ నగర్ కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో గడపగడపకు రాములోరి అక్షింతలు

**ముధోల్, జనవరి14 ,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ ప్రజలకు అయోధ్య శ్రీరాముల అక్షింతల పంపిణీ కొనసాగుతుంది. ఆదివారం భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి అయోధ్య శ్రీరాములోరి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ దశరథ్ మాట్లాడుతూ జనవరి 22 న జరిగే రామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో పండుగలా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరు హారతులతో స్వాగతం పలికి అక్షింతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ సభ్యులు మణికంఠ, అనిల్, సాయి, మనోహర్, సాయినాథ్, శివ , నితీష్, సాయి కృష్ణ భగత్ సింగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఉట్నూర్ సపోట పంట (ఫల సాయం) వేలం

**ఆదిలాబాద్ జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**



ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఉట్నూర్ ఉద్యాన నర్సరీ (హెచ్ ఎన్ టి సి) లోని సపోట తోట ఫల సాయాన్ని వేలం వేయనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి చాహత్ బాజ్ పాయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ ఉద్యాన నర్సరీ లో 128 సపోట చెట్లు ఉన్నాయని, యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేసినట్లు తెలిపారు.. సంవత్సరం పాటు రెండు పంటలకు కలిపి వేలం పాట ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వ్యాపారస్తులు, సంస్థలు ఈ నెల 19 వ తేదీన సాయంత్రం 4 గంటలకు ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ ఉట్నూర్ కార్యాలయం లో జరిగే వేలంపాట (ఓపెన్ టెండర్) లో పాల్గొనాలని పిఓ కోరారు. ఇతర వివరాల కొరకు ఉట్నూర్ ఐటీడీఏ లోని ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ (పి హెచ్ ఓ) ని సంప్రదించాలన్నారు.

## కడెం ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**కడెం,జనవరి14,సూర్య మేజర్ న్యూస్**



కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్ట్ ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదివారం సందర్శించారు. ప్రాజెక్ట్ అందాలను తిలకించిన అనంతరం, ప్రాజెక్ట్ లోని బోట్ లో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఇందులో ఖానాపూర్ సిఐ మోహన్, పేంబి ఎస్సై రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

## జన చైతన్య యాత్రను విజయవంతం చెయ్యాలి

**బోథ్ ,జనవరి 14, సూర్య మేజర్ న్యూస్**

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని జన చైతన్య కన్వీనర్ చెంచు రామకృష్ణ, పిలుపునుచ్చారు.ఆదివారం బోథ్ మండలంలోని పట్నాపూర్ ,మేడిగూడ ,డీప్ గూడా,ఇంకర్పల్లి, చింతగూడ, బాబేర, కొత్తపల్లి,నక్కలవాడ, గ్రామలలో జన చైతన్య యాత్రను విజయవంత చేయాలని గ్రామస్తులతో కలిసి అవగాహనా సమావేశాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ తెగల యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేస్తూ ఆదివాసీల సమస్యల పరిష్కారం కొరకు మార్చ్ మాసంలో చలో జోడే ఘాట్ వద్ద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఇందులో ఆదివాసీ తెగల రిజర్వేషన్ వలస వాదులను తొలగించడం జిఓ నెంబర్ 3 ఆదివాసీ దార్మిక పరిషత్ ఏర్పాటు 1/70 ఎల్టిఆర్ పీసా చట్టాల అమలుకు ప్రభుత్వాలు చొరవచుపాలని డిమాండ్ చేస్తూ దీనికి గాను జిల్లాలోని ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ, సర్మేడి ఆడేం భీంరావ్, న్యాయవాది పంద్రం శంకర్, మాడవి లాల్ దేవ్ పటేల్, నిలకాంత్ రావ్, గోపాల్ ,కనక అమృత్ రావ్,మాడవి శ్రీనివాస్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన పూర్వీకుల సంప్రదాయాలను కాపాడుకోవాలి నాతరి స్వామి

**బెల్లంపల్లి జనవరి 14 సూర్య మేజర్ న్యూస్**



బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల్ మండలం నార్వాయిపేట్ గ్రామ పంచాయతీ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా నెన్నెల్ యూత్ అధ్యక్షులుడిసిసి మెంబర్ లావుడ్య రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ముగ్గుల పోటీలకి ముఖ్య అతిగా పాల్గొని బహుమతులు మొదటి బహుమతి కునుసోత్ కళావతి రెండవ బహుమతి దేదావత్ వనిత . జాడి భాగ్యలక్ష్మి మూడవ బహుమతి .అందించిన టి పి సి సి ప్రచార కమిటీ జాయింట్ కన్వినర్ నాతరీ స్వామి వారు మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు ఇచ్చిన సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని ప్రతి పండుగ భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎంపిటిసి హరీష్ గౌడ్, ఎంపిటిసి దాగం రమేష్ , కిషన్ రెడ్డి , నేన్నెల్ సర్పంచ్ తోట శ్రీనివా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ కు చేరుకున్న ముజ్గి మల్లన్న పల్లకి

**నిర్మల్ జనవరి 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ముజి మల్లన్న పల్లకిని ఆదివారం గ్రామస్తులు ఘనంగాస్వాగతించారు. ఈ సందర్భంగా గ్రామంలో మంగళ వాయిద్యాలతో పల్లకిని స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ముల్జీ గ్రామంలోని కొలువైన మల్లన్న స్వామి పల్లకి నిర్మల్, ఖానాపూర్,బోథ్ జైనథ్ మీదుగా వెళ్లి తిరిగి స్వగ్రామానికి పౌర్ణమిలోగా చేరుకుంటుందని భక్తులు తెలిపారు.